## దేహదారుఢ్య పరీక్షల్లోనూ సత్తా చాటండి : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో ఈనెల 22 నుంచి జనవరి 3 వరకు పది రోజుల పాటు జరిగే ఫిజికల్ ఈవెంట్స్‌కు అభ్యర్థులంతా సమాయత్తం కావాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దిశా నిర్దేశం చేశారు. బుధవారం అయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రిలిమినరీ పరీక్షలో మొదటి విజయం సాధించారని అదే అత్మవిశ్వాసంతో దేహదారుఢ్య పరీక్షల్లోనూ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. తొలిసారిగా ఈ ప్రాంత అభ్యర్థుల కోసం సిద్దిపేట పరేడ్ మైదానంలోనే ఈవెంట్స్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టుదలతో ముందుకుసాగాలన్నారు. దేహదారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షకు సంబంధించి ఉచిత కోచింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని మిమ్మల్ని మీరు నమ్ముకోవాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు చోటు లేదని దళారులను నమ్మి మోసపొవద్దన్నారు కష్టపడితే విజయం దక్కుతుందన్నారు.




## రంగంపేటకు చెందిన కల్పనకు డాక్టరేట్

**కొల్చారం, డిసెంబర్21 ప్రభాతవార్త:** కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన విద్యార్థిని టి. కల్పన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీ పొందింది. ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ నాయుడు అశోక్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలు తీరుపై ఆమె తన తీసెస్ సమర్పించగా, ప్రొఫెసర్ నాయుడు అశోక్, జాడి ముసలయ్యల బృందం మంగళవారం వైవా నిర్వహించి డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మాని యా యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.


డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేస్తున్న ప్రొఫెసర్లు


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

### ఆయిల్‌ఫామ్ సాగులో జిల్లాను రాష్ట్రానికే
## ఆదర్శంగా నిలుపుదాం : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల అదేశాల మేరకు అయిల్‌ఫామ్ సాగులో జిల్లాను రాష్ట్రానికే అదర్శంగా నిలిచేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం అయిల్‌ఫామ్ సాగుపై వ్యవసాయ, ఉద్యానవన, అయిల్‌ఫెడ్ సంస్థ, ఇవిఎస్, ఎచ్‌ఎఓ, ఎఓ, ఏఈఓలతో అయన సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అయిల్‌ఫామ్ సాగుతో మంచి లాభాలు ఉన్నాయన్నారు. అయిల్ ఫామ్ సాగులో వెనుకబడిన మండలాలు, గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి టీమ్ వర్క్‌గా వ్యవసాయ అనుబంధశాఖాలు చొరవ చూపాలన్నారు. ఏఓలు, ఏఈఓలు లక్ష్యాలను ఎంచుకుని వాటికి అనుగుణంగా రైతులు ముందుకు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ యేడు ఎంచుకున్న టార్గెట్‌ను పూర్తి చేసేలా ముందుకు సాగాలన్నారు. సమావేశంలో వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ డీడీ రామలక్ష్మీ, అయిల్ ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా ముగిసిన సర్వసభ్య సమావేశం


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి రాజురాథోడ్

**సంగారెడ్డి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశం బుధవారం సర్వసాదారణంగా సాదాసీదాగా ముగిసింది. ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్ అధ్యక్షతన జరిఇన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సభలో చదివి వినిపంచారు. పలువరు సభ్యులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభ్యున్నతికి పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తోందని, అధికారులు మంజూరైన నిధులతో నాణ్యవంతమైన పనులను సకాలంలో పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు చేస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ షాజీలుద్దీన్, తహసీల్దార్ కిషన్, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, రైతు బంధు మండల అధ్యక్షులు నందు పాటిల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ పోటీల్లో నరేష్‌కు మెడల్

**రామాయంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్తః** గోవాలో జరిగిన ఐసీఎన్ ఇండియా ఇంటర్‌నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో రామాయంపేటకు చెందిన నరేష్ మెడల్ సాధించారు. గత వారం గోవాలో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుండి 825 మంది బాడీ బిల్డర్‌లు పోటీపడ్డారు. అట్టహాసంగా జరిగిన ఈ పోటీల్లో నరేష్ ఐదవ స్థానం సంపాదించారు. నరేష్ రామాయంపేట పట్టణంలోని పాప్రికా హోటల్ సమీపంలో ఉన్న ఫైట్ టు ఫిట్ అనే జిమ్‌లో ట్రైనర్‌గా సేవలు అందిస్తున్నాడు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ బాడీ బిల్డింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ఆనంద్ సర్ ప్రేరణగా నిలిచాడని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఐసిఎన్ ఇండియా ఇంటర్నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నరేష్‌కు రామాయంపేటకు చెందిన పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర మంత్రి కెటిఆర్‌ను కలిసిన నర్సాపూర్ సర్పంచ్‌లు

**నర్సాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** రాష్ట్ర మున్సిఫల్, ఐటి శాఖల మంత్రి వర్యులు కెటిఆర్‌ను ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డితో పాటు బుదవారం నర్సాపూర్ మండలంలోని పలువురు సర్పంచ్‌లు మర్యాధ పూర్వకంగా కలిశారు. నర్సాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, తుజాల్‌పూర్ గ్రామ సర్పంచ్ గాలి శ్రీరాములు, ఉప సర్పంచ్ రమేశ్ తదితరులు మంత్రి కెటిఆర్ ను కలిసి నర్సాపూర్ నియోజకవర్గానికి ఎస్టీ సబ్ ప్లాన్ కింద నిదులు గిరిజన తండాల్లో రోడ్లు వేయడానికి 83 కోట్లు మంజూరు చేసినందులకుగాను అదేవిదంగా తుజాల్‌పూర్ గ్రామ పరిధిలోని వాల్యా తండా రోడ్డుకు నిధులు మంజూరు చేయడం, నర్సాపూర్ మండలంలో 9 గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు గాను 25 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాల్యా తండా రోడ్డుకు నిదులు మంజూరు చేయడం పట్ల ఆ గ్రామ సర్పంచ్ గాలి శ్రీరాములు, ఉప సర్పంచ్ రమేశ్ లు మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. అదేవిదంగా నర్సాపూర్ మండలంంలోని ప్రతి గ్రామ పంచాయతీలకు సిసి రోడ్ల నిర్మాణాలకు గాను 20 లక్షల నిధుల చొప్పున అట్టి నిధులు మంజూరు చేయాలని మంత్రి కెటిఆర్ ను కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోడ్లకు నిధులు మంజూరు చేసినందులకు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినందులకు గాను మంత్రి కెటిఆర్ కు, ఈ నిధులు రావడానికి విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలియజజేశారు.


హైద్రాబాద్‌లో మంత్రి కెటిఆర్‌ను కలిసిన నర్సాపూర్ సర్పంచ్‌లు తదితరులు

### దళితుల కుటుంబాల్లో వెలుగులు
# నింపడానికే దళితబంధు

**దళితబంధు రాష్ట్ర పరిశీలకులు లక్ష్మారెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపడానికే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని దళితబంధు పథకం అమలు చేస్తుందని లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని అర్థికంగా ముందుకు వచ్చి ఇతరులకు అదర్శంగా నిలువాలని దళితబంధు రాష్ట్ర పరిశీలకులు వి. లక్ష్మారెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని చెల్కలపల్లి, నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామాల్లో అయన బుధవారం జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఈడీ బి.ఎన్. రామాచార్యతో కలిసి దళితబంధు కింద మంజూరు వచ్చిన డెయిరీ ఫామ్స్, పౌల్ట్రిఫామ్స్ ఇతర పథకాలపై అయన లబ్దిదారులను నేరుగా కలిసి మాట్లాడారు. సిఎం కెసిఅర్ అందిస్తున్న దళిత బంధు పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళితబంధు పథకం కింద వచ్చిన యూనిట్లను దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. దళితులు అర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సిఎం కెసిఅర్ లక్ష్యమన్నారు. గతంలో ఎన్నాడు లేని విధంగా దళితులను అర్థికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇతరుకు అదర్శంగా నిలుపడానికే దళితబంధు పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో దళితకు షరతులు లేకుండా రుణాలు ఇవ్వలేదన్నారు. సిఎం కెసిఅర్ మాత్రం దళితుల అర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి షరతులు లేకుండా ఒక్క రూపాయి తిరిగి చెల్లిచకుండా రూ.10 లక్షల దళిత బంధు పథకం కింద మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా దళితబంధు పథకం ప్రవేశపెట్టి ఉపాధి కల్పిస్తున్న సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అయన వెంట మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


దళితబంధు లబ్దిదారులతో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకులు లక్ష్మారెడ్డి

# ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు రావాలి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రైతులకు సూచన**

**చిన్నకోడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన బుధవారం సాదాసీదాగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అయిల్‌ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలన్నారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో ప్రతి ఒక్కరూ అర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత పేదలకు ఉచితంగా కంటి అపరేషన్లు చేసి మందులు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీల్లో కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి హరీష్‌రావు సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఎఎంసి చైర్మన్ కొండం వనతిరవీందర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, అయా గ్రామాల సర్పంచ్, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్

# పర్యాటకులను ఆకర్శించే విధంగా పోచారం ప్రాజెక్ట్

**అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**

**మెదక్ అర్బన్, డిసెంబర్21 ప్రభాతవార్త:** పర్యాటకులను ఆకర్శించే విధంగా పోచారం ప్రాజెక్ట్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ నుండి వచ్చిన సీనియర్ కన్సల్టెంట్, నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారితో కలిసి పోచారం ప్రాజెక్ట్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరుచుటకు ఉన్న మెరుగైన అవకాశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా పోచారం అభయారణ్యం ప్రాంతంలో సుమారు 30 ఎకరాల స్థలంలో థీమ్ పార్కును ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఇందులో శిథిలావస్థలో ఉన్న రెండు గెస్ట్ హౌస్‌ల నిర్మాణం, హోటల్స్‌తో పాటు బోటింగ్, చిల్డ్రన్స్ గేమ్స్, శౌచాలయాలు, లైటింగ్, పార్కింగ్ వంటివి ఏర్పాటు చేయుటకు కన్సల్టెంట్‌లతో కలిసి ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. ఇందుకు సంబంధించి లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో త్వరలో కన్వరెజ్జన్సీసి సమావేశం ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికు తుది రూపు తీసుకువస్తామని ప్రతిమ సింగ్ తెలిపారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిస్తే వారాంతపు సెలవుల్లో జిల్లా ప్రజలతో పాటు, సమీపంలో ఉన్న హైదరాబాద్ వాస్తవ్యులు కూడా ఉల్లాసం, ఆటవిడుపు కోసం నర్సాపూర్ అటవీ ప్రాంతంతో పాటు ఏడుపాయల, చర్చి, ఖిల్లా, పోచారం ప్రాంతాలను తిలకిస్తారని, తద్వారా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి శ్రీనివాస్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ సీనియర్ కన్సల్టెంట్ బాలచందర్, నీటి పారుదల శాఖ డీఈఈ రాజు తదితరులు పాల్గొన్నారు.


పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పర్చడం కోసం అవకాశాలపై సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

# పైసలిస్తేనే ఫైలు కదులుతుందా?

**- అధికారుల పనితీరుపై దళితుల ఆగ్రహం**
**- డిప్యూటీ తహసీల్‌దార్, సిబ్బందిపై చర్యకు డిమాండ్**

**హుస్నాబాద్, డిసెంబరు21, ప్రభాతవార్త :** ముదుపులు ఇవ్వకుండా ఒక్కటంటే ఒక్క ఫైలు కార్యాలయంలో కదలదని అన్నట్టుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్‌లోని కోహెడ మండల తహసీల్ అధికారుల తీరు ఇది అని మండలంలోని కాచాపూర్‌కు చెందిన దళితులు గగ్గోలు పెడుతున్నారు. పైసలు ఇవ్వనిదే ఫైలు ఏమాత్రం కదలదని అధికారులు చెబుతున్నట్లుగా తమకు చెందిన భూమిని ఇతరుల వద్ద డబ్బులు దండుకుని వారికి చేసినట్లుగా తమ భూమిని తాము దక్కించుకోవాలని తపన నడితే సైతం ఇదే పైసల పద్ధతి ఉంటుందని చెబుతున్నారని కాచాపూర్ దళితులు మండిపడుతున్నారు. ఇక వివరాల్లోకి వెళితే కోహెడ మండలం కాచాపూర్ గ్రామంలోని దళితులైన జేరిపోతుల ఎల్లయ్య తండ్రి అయిలయ్యకు చెందిన భూమి 152/అలో గల 14 గుంటల భూమిని జేరిపోతుల భాస్కర్ తండ్రి అయిలయ్య డాక్యుమెంట్‌లో తప్పుడు రికార్డును సృష్టించి డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు ఇదే కార్యాలయంలో ధరణి విభాగంలో విధులు నిర్వహిస్తున్న వారు 152/ఆ అనే తప్పుగా మార్చి తాము తిన్న డబ్బులకు అతనికి ఏదోకటి చేయాలన్న తపనతో తమ చేతివాటాన్ని ప్రదర్శించి ఒక బిట్‌నుండి జేరిపోతుల ఎల్లయ్య భూమిని అక్ర మంగా జేరిపోతుల భాస్కర్ పేరిట మార్పించుకున్నారు. కాదు అధికారులే మార్చారు. తమకు జరిగిన ఈ అన్యాయంపై డిప్యూటీ తహసీల్ దృష్టికి తీసుకెళ్ళగా ఆ సారు మేము పత్రాలు చూసి పని చేయము అంటూ దురు సుగా చెపుతూ మీకు దిక్కున్న చోట చెప్పుకోమని హుంకరించాడు. ఈ విషయం పై తాము న్యాయం కావాలంటూ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ వారిని కలెక్టరేట్‌కు పిలిపించి ఏం పనిచేవారు మీరు కళ్ళుకానరావడంలేదా ఈకంటూ నాలుగు చీవాట్లు వేసి ఈ భూమి సమస్యపై తనకు తక్షణమే రిపోర్టు దాఖలు చేయాలని ఆదేశాలు ఇచ్చారని జేరిపోతుల ఎల్లయ్య కుమారుడు జేరిపోతుల సుమన్ 'ప్రభాతవార్త'కు చెపుతూ వాపోయారు. ఇదే అన్యాయంపై కోహెడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్కడి ఎస్ఐ నరేందర్‌రెడ్డి వారిని పిలిపించగా వారు ఒక పెద్దమనిషితో వచ్చి తమకు న్యాయం చేస్తామని మీ భూమిని సర్వేచేయించి హద్దులు నిర్వహించి మీ భూమి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చి ఇంతకాలమైనా సమస్యను పరిష్కరించడం చేయడం లేదని జేరిపోతుల సుమన్ వాపోతున్నారు. ఈ భూదగా తతంగంపై జరిగిన చేసిన అన్యాయంపై బాధ్యులైన డిప్యూటీ తహసీల్‌దార్, ధరణిలో విధులు నిర్వహిస్తున్న మరోవ్యక్తితో పాటు అక్రమంగా తన పేరిట భూమిని మార్పిడి చేయించుకున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని దళిత నిరుపేదలమైన తమకు న్యాయం జరిగేలా చేయాలని కాచా పూర్ గ్రామానికి చెందిన జేరిపోతుల సుమన్ డిమాండ్ చేస్తున్నారు.

## యువకుడి ఆత్మహత్య

**పాపన్నపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాంతీర్థం గ్రామంలో ఓ యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎఎస్ఊ సంగన్న కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గాలెం ఏసు (39) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల మధ్యానికి బానిసైన ఏసుతో భార్య చెడు అలవాటును దూరం కావాలని చెప్పినా తానేమి పట్టించుకోకుండా చెడు వ్యసనాలకు అలవాటైనాడన్నారు. ఈ నెల 16న మృతుడి ఏసు మద్యం సేవించి రాత్రికి ఇంటికి రావడంతో భార్య పద్మ మందలించింది. ఈ నెల 17న ఉదయం ఇంట్లో నుంచి బయటకు పోయిన ఏసు గ్రామంలోని ఓ చెట్టు కింద పురుగుల మందును తాగి అవస్థలు పడుతుండటంతో అటుగా వెళ్లిన వారు విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందచేశారు. ఏసును 108 వాహనంలో మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఏసును హైద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స అందుకుంటూ మంగళవారం రాత్రికి తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ వివరించారు.


సెమీ క్రిస్మస్ వేడుకల్లో కేక్‌ను కట్ చేస్తున్న రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**హాజరైన చింతా ప్రభాకర్**

**సదాశివపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ అధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఉద్దేశించి మాట్లాడుతూ క్రైస్తవులకు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే చర్చిలకు, పాస్టర్లకు అభివృద్ధి పథంలో నడిపించడానికే ఉందన్నారు. గత ప్రభుత్వాలు క్రైస్తవులను పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. మంత్రి హరీష్‌రావు జిల్లాలో క్రైస్తవుల గురించి ఎప్పకప్పుడు కలెక్టర్లతో చర్చిస్తున్నారన్నారు. ఈ వేడుకలను నిర్వహించడం ఇదే మొదటి సారి అని సదాశివపేట మండలంలో ఎప్పుడు చేయలేని విధంగా ఘనంగా ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు అభినందించారు. పెద్ద ఎత్తున మహిళలు కార్యక్రమానికి తరలిరావడం ఎంతో అభినందనీయమన్నారు. ఎల్లవేళలా నేను మీకు సేవచేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, కార్యదర్శి అరిఫోద్దిన్, ఎంపిటిసిలు సత్యనారాయణ, సునిత సుధాకర్, సర్పంచులు లక్ష్మారెడ్డి, ఏసయ్య, అశోక్, హన్మంత్‌రెడ్డి, కుమార్, శేఖర్, సంగమేశ్వర్, దాసు, నరేష్‌గౌడ్, నాయకులు శ్రీహరి, రమేష్, కౌన్సిలర్ ప్రకాష్, సలావుద్దిన్, మాజీ సర్పంచులు బాల్‌రాజ్, సత్యం, నాయకులు రాజు, నవీన్, చోటుమియా, యాదవ్‌గౌడ్, నాగేష్, వీరయ్య, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటీ నుంచి ఈవెంట్స్ పరీక్షలు.. పకడ్బందీ ఏర్పాట్లు

**- హాజరు కానున్న 8,013 పురుషులు, 1,970 మంది మహిళా అభ్యర్థులు**


ఈవెంట్స్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ నియామక మండలి అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల కోసం మొదటి ప్రాథమిక పరీక్ష(ప్రిలిమినరీ)లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు(ఈవెంట్స్) నిర్వహించడానికి సీపీ శ్వేత అధ్వర్యంలో పకడ్బంధీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 22 నుంచి జనవరి 3 తేదీ వరకు పది రోజుల పాటు నిర్వహించే 1600, 800 ట్రాక్, లాంగ్ జంప్, షాట్‌పుట్ ఈవెంట్స్ పరీక్ష కోసం అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ప్రాథమిక రాత పరీక్షలో 9,983 మంది అభ్యర్థులు అర్హత సాధించి దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికయ్యారు. 8013 పురుషులు, 1970 మంది మహిళ అభ్యర్థులు ఉన్నారు. ఈవెంట్స్‌లో భాగంగా బుధవారం ట్రయల్ రన్ నిర్వహించారు. ఈవెంట్స్ పరీక్షలను పూర్తి పారదర్శకంగా, సీసీ కెమెరాల నిఘా, నూతన టెక్నాలజీతో నిర్వహించనున్నారు. ఎక్కడ కూడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 22న 600 మంది అభ్యర్థులు, 23న 800, 24,979, 27న 991, 28న 1200 మంది చొప్పున అభ్యర్థులకు ఈవెంట్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. 29న 1200, 30న 1200, 31న 1200, జనవరి 2న 1200, 3న 613 మంది చొప్పున అభ్యర్థులకు ఈవెంట్స్ నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందునాయక్**

**రామాయంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్తః** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు అందుతున్నాయని, ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లవద్దని జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందునాయక్ సూచించారు. రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సూవలను పరిశీలించి, రోగులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిని ఉపయోగించుకోవాలని సూచించారు. రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టతో పాటు ఇంకొంత మంది వైద్యులను నియమిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించబడతాయని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకేశిని, డాక్టర్ ప్రదీప్‌రావుతో పాటు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రభుత్వాసుపత్రిని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి చందునాయక్

# ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట

## అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

**జోగిపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** ప్రతీ నిరుపేద కుటుంబాలు కూడా పండగలను ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలనే సదుద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో గొప్ప మనసుతో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అందులో భాగంగానే క్రిస్మస్ పండగను పురస్కరించుకుని క్రిస్టియన్ కుటుంబాలకు బట్టలను అందచేయటం జరుగుతుందని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. బుధవారంనాడు జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫంక్షన్‌హాలులో నియోజకవర్గంలోని అన్నిమండలాలకు చెందిన క్రిస్టియన్ కుటుంబాలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే క్రాంతికిరన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో ఈ విధంగా నిరుపేదలకు బట్టల పంపిణీ జరుగుతుం దని తెలిపారు. ప్రతీ ఒక్కరి సంక్షేమాన్ని గురించి ఆలోచించే మన ముఖ్యమంత్రి ఏ మతానికి చెందిన నిరుపేద కుటుంబాలు కూడా తమ దీన పరిస్థితిలో పండగలు జరుపుకోకుండా ఉండకూడదనే సదాలోచనతోనే నిరుపేదలకు బట్టల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితి ఒక్క మన రాష్ట్రంలోనే కాకుండా దేశమంతటాకూడా మన రాష్ట్రంలో అమలవుతున్నటువంటి బృహత్తరమైన పథకాలు అమలు చేయాలనే ఒక దృఢమైన సంకల్పంతోని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేసారని తెలిపారు. మరి అందరు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మళ్లీ వచ్చే ఎన్నికల్లో కేసిఆర్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం నిరుపేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. అంతకుముందు క్రిస్టియన్ ఫాస్టర్లు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, టిఆర్ఎస్ నాయకులు పి.నారాయణ, మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డిలతోపాటు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఎమ్మార్వోలు వెంకటేశం, ప్రభులు, కిష్టయ్య పాల్గొన్నారు.


నిరుపేదలకు బట్టలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

# మంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం

**సంగారెడ్డి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తారీఖున రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీస్‌రావు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ అధికారులను ఆదేశించారు. మంత్రి పర్యటనను పురస్కరించుకుని బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసి పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో అయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్‌లు మాట్లాడుతూ27వ తేదీన మంత్రి హరీష్‌రావు పట్టణంలో డబులన బెడ్ రూం ఇండ్లలో లబ్దిదారులతో గృహ ప్రవేశం చేయనున్నారన్నారు. పట్టణంలో నూతనం గా నిర్మించిన మోడల్ మార్కెట్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారన్నారు. పట్టణంలో ముస్లిం షాదిఖానాకు, హజ్‌హౌజ్‌కు శంకుస్థాపనలు చేస్తారన్నారు. అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. మంత్రి పర్యటనను పురస్కరించుకుని అయా శాఖల అధికారులకు కేటాయించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షిషా, వీరారెడ్డి, జడ్పీట సిఇఓ ఎల్లయ్య, ఆర్‌డిఓ రమేశ్‌బాబు, తహసీల్దార్ జయస్వామి, మున్సిపల్ కమీషనర్ మల్లారెడ్డి, ఆయా శాఖల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేల దృశ్యం


మాట్లాడుతున్న సీపీఐ డివిజన్ కార్యదర్శి సి.హెచ్ అశోక్

## పేదోడికి దూరంగా మారిన భూమి

### డివిజన్ సహాయ కార్యదర్శి అశోక్

**సంగారెడ్డి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** వ్యవసాయం చేసుకోవడానికి పేదోడికి భూమి దూరంగా మారిందని సీపీఐ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి సి.హెచ్. అశోక్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్‌లో సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్ మాట్లాడుతూ పేద వర్గాల వారికి రోజు రోజుకు భూమి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ ప్రాంతంలో పంటలతో పచ్చగా ఉండే భూమి నేడు రియల్ వ్యాపారులు భూమిని కొనుక్కొని ఇక్కడున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే రోజుల్లో భయంకరమైన సమస్యలు వచ్చే రోజులు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం రియల్ వ్యాపారులు చేస్తున్న కొనుగోలు చేస్తున్న భూములను నిలిపివేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మనూరు మండల కార్యదర్శి బి.ఇసాక్, జీ.ప్రవీన్‌కుమార్, రాజు, నవీన్, , పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

### బ్లూ మూన్ లాడ్జీని ప్రారంభించిన చింతాప్రభాకర్

**సదాశివపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** సదాశివపేట మున్సిపల్ పరిధిలో బ్లూ మూన్ లాడ్జీ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హ్యాండూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, వీరేశం, ఇంద్రమోహన్‌గౌడ్, ముభిన్, శివ, అంజయ్య, సభ్యులు సలావుద్దిన్, మద్దికుంట సర్పంచ్ అరిఫోద్దిన్, ఆంజనేయులు, రత్నాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### విశ్వకర్మ మహాసభలో నూతన కార్యవర్గం


సభ్యులను శాలువ, పూలమాలలతో సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని శ్రీ వీరబ్రంహ్మం ఆలయంలో బుధవారం అఖిల భారతీయ విశ్వకర్మ మహసభను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా ఎన్నికల సందర్భంగా సదాశివపేటకు రాష్ట్ర అధ్యక్షులు జగనాథ్ హజరై ఎన్నికలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా మెదక్ శ్రీనివాస్‌చారి, సెక్రెటరిగా సిం హ చారి, జాయింట్ సెక్రెటరిగా మనోహర్‌చారి, గౌరవ అధ్యక్షులుగా నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులుగా రేజింతల్ రామచంద్రయ్య, సలహాదారులు గా మెదక్ నాగభూషణంచారిలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్నున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలో పురాతన ఆలయాలను జీర్ణోదారణ చేయడంతో పాటు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలోని హనుమాన్ దేవాలయం పునరుద్ధరణ పనులకు బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనం తరం రెడ్డి సంక్షేమ సంఘం భవనం నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వ హించారు. మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహ పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణవిజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ కుమార్ గౌడ్, గుమ్మడిదల సర్పంచ్ నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, రెడ్డి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం అందజేత


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** దోమడుగు గ్రామానికి చెందిన ఆసిఫ్ కు రోడ్డు ప్రమాదం జరిగి తలకు బలమైన గాయమై హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. అతనికి మెరుగైన వైద్యం చేయడానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకలు ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్పందించి తన తనయుడు గూడెం విక్రమ్‌రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ 20 వేల రూపాయల ఆర్థిక సహాయం బుధవారం నాడు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మురళి మద్ది శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కటికెవీర నవీన్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు ఫయాజ్ మతిన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### చీకూర్తి మాజీ సర్పంచ్ మృతి

**న్యాల్‌కల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని చీకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ పండరి బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. మాజీ సర్పంచ్ పండరి మృతి చెందినట్లు తెలుసుకున్న గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, నాయకులు చీకూర్తి రామానికి చేరుకుని పండరి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్‌గా విధులు నిర్వహించి గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల విషయమై అక్కడికి చేరుకున్న ప్రజలు చర్చించుకోవడం కానవచ్చింది.

### అల్ట్రా మోడరన్ ట్రక్కుల కొనుగోలు చేసిన నువోకో

భారతీయ సిమెంట్ రంగంలో అప్రతిహతంగా దూసుకుపోతున్న సంస్థ నువోకో విస్టాస్ కార్ప్ లిమిటెడ్. భారతదేశంలో ఐదో అతిపెద్ద కంపెనీ ఈస్ట్ ఇండియా కంపెనీ టైమ్లో అతిపెద్ద సామర్థ్యం కలిగిన కంపెనీగా పేరు తెచ్చుకుంది. నువోకో విస్టాస్‌భారతీయ నిర్మాణ రంగంలో తన కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నువోకో ప్రొటెక్ట్ అవర్ ప్లానెట్ అనే కాన్సెప్టుకు కట్టుబడి ఉంది. తన మాటల్ని చేతల్లో చేసి చూపిం చేందుకు అనుక్షణం పరితపించే నువోకో ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ కోసం తమ రవాణా రంగంలో అధునాతన అల్యూ మినియం బాడీ ట్రక్కులను జోడించింది.


సాధారణ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి

## కంగ్టిలో సాధారణ సర్వసభ్య సమావేశం

**కంగ్టి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** కంగ్టి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి ఆధ్యక్షతన బుధవారం నాడు సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎపీఓ బస్వరాజ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఉపాధిహామీ పథకంలో ఆయా గ్రామంలోని గ్రామస్థులందరూ చేసిన పనిని అడిట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. అడిట్ నిర్వహించిన తదుపరి గ్రామసభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలో ఈ నెల 27న ఉపాధిహామీ పథకం అడిట్‌లో భాగంగా ప్రజాదర్బార్ సమావేశాన్ని నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కంగ్టి ఏఈఓ ప్రవీణ్ చారి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతులు ఈకెవైసిని తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. విద్యుత్ అధికారులు మాట్లాడుతూ రైతులు ట్రాన్స్‌ఫార్మర్లకు డిడిలను కట్టుకోవాలని వెంటనే వారికి విద్యుత్ కలెక్షన్‌లు ఇస్తామని వారు అన్నారు. కంగ్టి ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా తాండలకు నూతన రోడ్డుకు నిధులు మంజూరు కావడంతో స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని, అలాగే సిఎం కెసిఆర్ కు అభినందనాలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆయా గ్రామాల ప్రజలు అభివృద్ధి చెందెవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముజాఫరోద్దిన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కోట ఆంజనేయులు, ఉప ఎంపీపీ రేఖపాటిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్టీసీ సేవల ప్రారంభ వేడుకలు

**కంగ్టి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** కంగ్టి మండలంలో ప్రయాణ ప్రాంగణంలో బుధవారం నాడు ఆర్‌టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ ప్రారంభమయి 90 సంవత్సరాలు కావడంతో ఆర్టీసీ సేవలను గ్రామ గ్రామానికి తెలియపర్చుటకు కళాకారులు, నృత్యప్రదర్శన, ఆట, పాటలు, డప్పు వాయిద్యాలతో ఆర్టీసీ బస్సు అందించే సేవల గురించి పాటలు, ఆటల రూపంలో తెలియపర్చరు. మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులను వారి సమక్షంలో అలాగే గ్రామస్థుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటూ ఆర్టీసీ బస్సును జన్మదిన వేడుకను జరిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది మాట్లాడుతూ ఆర్టీసీ చేసే ప్రతి ఒక్క విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు, అదే వికలాంగులకు రాయితీలో సగభాగం ఛార్జీలు తీసుకుంటూ, కుటుంబ సభ్యులంతా సౌకర్యవంతంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ సేవలు ఎంతగానో ఉపయోగ పడుతుందని వారు తెలిపారు. ఆర్టీసీ కళాబృందం, ఉపసర్పంచ్ కొంకే గణపతి, గౌస్, మాజీ సర్పంచ్ విఠల్ జాదవ్, ఎంపీటీసీ శ్రీకాంత్, కో-ఆప్షన్ మెంబర్ హైవద్, దివంగత మాజీ సర్పంచ్ పూజకృష్ణ ముది రాజ్, కార్గో నారాయణఖేడ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మారుతి, ఆర్టీసీ సిబ్బంది భాస్కర్, సూర్యకాంత్, సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ కార్డు కల్పించాలి

## హెచ్ఎంఎస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్

**రామచంద్రాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఈఎస్ఐ కార్డు కల్పించాలి హెచ్ఎంఎస్ ప్రెసిడెంట్ కంది శ్రీనివాస్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్‌లు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం ఈఎస్ఐ హాస్పిటల్‌లో హెచ్ఎంఎస్, బీహెచ్ఈఎల్ సొసైటీ కార్మికులతో కలిసి ఈఎస్ఐ ఆస్పత్రి సౌకర్యాల సాధనకై నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద కార్మికులు, పరిశ్రమలు ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్నాయని అన్నారు. దాదాపు ఎనిమిది వందల పరిశ్రమలలో పనిచేస్తున్నారని తెలిపారు. పనిచేస్తున్న ఈ కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఉన్నటువంటి 9 డిస్పెన్సర్లకు మరమ్మతులు చేయాలని, అసంఘటిత కార్మికులకు న్యాయం చేయాలని చెప్పారు. ఈఎస్ఐ డిస్పెన్సరీలలో కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన సవతి ప్రేమ చూపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత అర్థమవుతుందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న మంత్రి మల్లారెడ్డి కార్మికుల పక్షాన ఏం చేస్తున్నారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, హెచ్ఎంఎస్ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేల దృశ్యం

## సిద్దివినాయకుడిని దర్శించుకున్న ప్రముఖులు

### -ఆలయంలో కలెక్టర్, ఎమ్మెల్యేల పూజలు

**న్యాల్‌కల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్ది వినాయక ఆలయాన్ని బుధవారం పలువురు ప్రముఖులు సందర్శించారు. ఆలయానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివకు మార్‌లు హాజరు కాగా ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు ఘనంగా స్వా గతం పలికారు. ఆలయ అర్చకులు మోహన్‌రావు, వినోద్, ప్రకాశ్, వెంకటేశ్ జ్యోషిలు మంత్రాలు వల్లిస్తుండగా ప్రముఖులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 24వ తారీఖు నుంచి 28వ తేదీ వరకు ఆలయంలో 223వ సిద్దివినాయక జయంతి ఉత్సవాలను కొనసాగనున్నందున ఆలయానికి ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని, అందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయా లని ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి అల్లాడి నర్సింలుకు సూచించారు. భక్తుల కోసం ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లపై నర్సింలు అల్లాడి కలెక్టర్, ఎమ్మెల్యేలకు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షిషా, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హోతిలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

### -పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


హోతి(బి)లో సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**సంగారెడ్డి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని హోతి(బి) గ్రామం లో సెమి క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో నిర్వహించిన వేడుకలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మొగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు మోహన్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ పవార్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యంజి రాములు యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహివుద్దీన్, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, గ్రామ సర్పంచ్ మహమ్మద్ పర్వేజ్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కుతుబుద్దీన్, మిథున్‌రాజ్, ఇజ్రాయిల్ బాబి, మహమ్మద్ యూనిస్, ప్రభు పాల్గొన్నారు.

## అన్ని మతాల సారాంశం ఒక్కటే

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని భారతీయులార డివిజన్ పరిధిలోని ఎల్ఐజి, మేక్ సొసైటీలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, టిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, ఆయా చర్చుల పాస్టర్లు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బోధన సామర్థ్యాలపై ప్యానల్ బృందం పర్యటన

**కంగ్టి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఎంఈఓ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్యా నల్ బృందం బుధవారం నాడు పర్యటించడం జరిగింది. దీంట్లో భాగంగా విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, ప్రార్థన పరిశీలించడం జరిగింది. విద్యా ర్థులకు భోదన, సామర్థ్యాలపై ప్రతి సబ్జెక్టుకు వారి బృందంలోని పాఠ్యాం శాలను నిపుణులు బోధన తరగతులను పర్యవేక్షించారు. విద్యార్థుల అభ్య సనను, ఉపాధ్యాయుల బోధన పాఠ్యాంశాలను, రేఖపఠాలను కృత్యా లను, పలు అంశాలపై కమిటీ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాయ్‌లతో పాటు ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాలు, అధ్యాపకులు తదితరులు ఉన్నారు. అనంతరం ఎంఈఓ శంకర్‌ను శాలువాతోసన్మానించడం జరిగింది.


దళిత బంధు లబ్దిదారులకు సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఉత్తర్‌పల్లిలో దళిత బంధు సామాగ్రి పంపిణీ

**కంది, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని ఉత్తర్‌పల్లి గ్రామంలో బుధవారం దళిత బంధు లబ్దిదారులకు సామాగ్రిని పంపిణి చేశారు. గ్రామానికి చెందిన బేగరి వినోదాకు పందిరి సాగు సామాగ్రి (స్ప్రేయర్లు, విత్తనాలు, ఎరువుల)లను పంపిణి చేశారు. కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ టి బాలయ్య, హార్టికల్చర్ ఏడి శైలజ, ఎంపిడిఓ కోట్ల విశ్వప్రసాద్, పంచాయితీ అధికారి రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై ప్రత్యేక చొరవ చూపాలి

### - ప్రిన్సిపాల్‌కు న్యాయమూర్తి ఆదేశం


పాఠశాలను తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి హన్మంత్‌రావు

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బాలికల రెసిడెన్షియల్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా బాధ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు సూచించారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికర సంస్థ ఉత్తర్వుల మేరకు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మహాత్మా జ్యోతి బాపులే బాలికల పాఠశాల (జోగిపేట శాఖ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి అక్కడ దక్కడ మురుగునీరు ప్రవహిస్తుండటాన్ని గమనించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అందచేసేందుకు సిద్దంగా ఉంచిన కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులతో కలసి న్యాయమూర్తి భోజనం చేశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

## జీర్లపల్లిలో స్వయం పాలన దినోత్సవం


స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**ఝరాసంగం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని జీర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థినుల రంగు రంగు చీరలతో, విద్యార్థులు దోతులు కట్టి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం కొనవచ్చింది. పాఠశాల ఒక రోజు ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా దివ్యకృప, హరిక, నవీన్, భావన, కారుణ్య, కీర్తన, దినేష్, రిహాన్‌లు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా సాయంత్రం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల రెగ్యూలర్ ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నేర్పరితో ఒక రోజులు విధులు నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, సునితీ, సీఆర్పీ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలకు అయ్యప్ప దీక్షాపరులు


శబరి మలకు పయనమైన అయ్యప్ప దీక్షాపరుల దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేట నుంచి అయ్యప్ప దీక్షాపరులు బుధవారం కేరళలోని శబరిమలకు పయనమయ్యారు. 41 రోజుల పాటు నిష్టనియమమాలతో అయ్యప్ప మాలను ధరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అయ్యప్ప స్వాములు అయ్యప్ప ఆలయంలో ఇరుముడులు కట్టుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్పస్వామిని స్మరిస్తూ యాత్రకు పయనమయ్యారు. అయ్యప్పస్వాములు శబరిమలకు వెళుతున్నట్లు తెలుసుకున్న గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని అయ్యప్పస్వాములును దర్శించుకుని ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఎంఈఓ దశరథ్‌కు ఘన సన్మానం

**సంగారెడ్డి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ కు మేళసంఘం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ముందుగా మేళసంఘం గ్రామ సర్పంచ్ కొమ్ము గళ్ళ శ్రీనివాస, గ్రామపెద్దలు, ఎస్ఎంసి చైర్మన్లు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిచే ఎంఈఓ దశర థ్ సేవా కార్యక్రమాల్లో సేవలందించినందుకు గౌరవ డాక్టరేట్ అందుకున్నందుకు ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ముగల శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గౌసోద్దిన్, వార్డ్ మెంబర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వీరన్న, గోపాల్, భుజంగం, సిద్దేశ్వర్, అనంతలక్ష్మి, సంధ్యారాణి పాల్గొన్నారు.


మేళసంఘం ప్రభుత్వ పాఠశాలలో సన్మానిస్తున్న ఉపాధ్యాయుల బృందం